

సీసీరోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ సులోచన

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

దహెగాం, అక్టోబరు 4: మండలకేంద్రంలో సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం ఎంపీపీ కంభగౌని సులోచన, జడ్పీటీసీ శ్రీరామారావులు ప్రారంభించారు. ఎస్‌డీఎఫ్ రూ.20లక్షల నిధులతో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను చేపట్టామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పుప్పాల లక్ష్మి, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, వైస్ ఎంపీపీ సురేశ్, కోఆప్షన్ సభ్యుడు హైమద్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ ధనుంజయ్ పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కాగజ్‌నగర్, ఆక్టోబర్ 4: కాగజ్‌నగర్ మండలంలోని రాస్పల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో గ్రామస్తులకు బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. బ్యాంకు పథకాలు, పంట రుణాలు, పొదుపు ,రుణం, విద్యా రుణం, గృహ నిర్మాణ రుణం, బంగారంపై రుణంతో పాటు సామాజిక భద్రత పథకాలు ప్రధానమంత్రి సురక్ష భీమా, ప్రధానమంత్రి జీవన జోతి, భీమా యోజన అటల్ పెన్షన్, యోజన నగదు రహిత లావదేవీలు, తదితర అంశాలపై ఖాతాదారులకు, ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సాయి చరణ్, సిబ్బంది ప్రవీణ్, సర్పంచ్ అశోక్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



చారిగాంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్

కాగజ్‌నగర్ టౌన్, అక్టోబర్ 4 : ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. బుధవారం మండలంలోని బురదగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని చారిగాం, రాజీవ్‌నగర్,గాంధీనగర్–2, ఎన్‌జీఓస్ కాలనీతో పాటు ఆయా గ్రామాల్లో సీసీరోడ్లు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పల్లె ప్రకృతివనంతో పాటు అనేక సంక్షే మ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం కోటీ రూపాయల అంచనా వ్యయంతో మండలంలోని కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు ఆయన తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, ఎంపీటీసీ తారా బాయి, సర్పంచ్‌లు చటారే స్వాతి, టేకం భీం బాయి, ఉప సర్పంచ్‌లు పున్నం, తిరుపతి, కారోబార్లు ధర్మయ్య, రాజ్‌కుమార్, కార్యదర్శులు స్వప్న, చాయ, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యులు బాబా, వార్డు మెంబర్లు షఫి, చంద్రకళ, బీఆర్‌ఎస్ నాయకులు గజ్జివాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సమస్య పరిష్కరిస్తా..

- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా..
- సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



పేపర్ మిల్లు కాంట్రాక్టు కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనప్ప

కాగజ్‌నగర్, అక్టోబర్ 4: పట్టణంలోని పేపర్ మిల్లు కాంట్రాక్టు కార్మికుల సమస్యను ముఖ్యమత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి, కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పేర్కొన్నారు. పట్టణంలోని పేపర్‌మిల్లు సమీపంలో బుధవారం కాంట్రాక్టు కార్మికులతో మాట్లాడారు. కార్మికుల విషయంలో పేపర్ మిల్లు యాజమాన్యం మొండి వైఖరి వీడాలని, కార్మికులకు రావల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పేపర్ మిల్లు యాజ మాన్యం కేవలం రూ. 3 కోట్లు మాత్రమే చెల్లిస్తాననడం సరికాదని కనీసం రూ. 6 కోట్లు చెల్లిస్తే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. లేని పక్షంలో పేపర్ మిల్లు గేటు ఎదుట నిరాహారదీక్ష చేపట్టి కార్మికులకు న్యాయం జరిగేలా చేస్తానన్నారు. మూతపడ్డ పేపర్ మిల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాయితీ కల్పించి తెరిపిం చిందన్నారు. ఈ ప్రాంతం వారికి ఉపాధి అవకాశాలు కల్పించి, అభివృద్ధి చెందాలనేఉద్దేశంతోనే మిల్లు తెరిపించామని చెప్పారు. పేపర్ మిల్లు యాజమాన్యం కార్మికులను వేధించడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పేపర్ మిల్లు కాంట్రాక్టు కార్మికులు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

**● విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట**

దహెగాం,అక్టోబర్ 4: విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే కోనప్ప అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు డీఎంఎఫ్‌టీ నిధులు రూ.60 లక్షలతో నిర్మించిన అదనపు గదులను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గతంలో మాదిరిగా కాకండా సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వ విద్యాలయాలు ఎంతో అభివృద్ధి పథంలో ముందకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తాను సొంతంగా నియోజక వర్గంలోని కళాశాలల్లో విద్యార్థులకు ప్రతి సంత్సం నాలుగు నెలల పాటు మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందిస్తునట్లు తెలిపారు. విద్యార్థులు విద్యను నేర్చుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం యువకులకు కేసీఆర్ క్రీడాకిట్టును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కంభగౌని సులోచన, జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామారావు, మా ర్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, వైస్‌ఎంపీపీ చౌదరి సురేశ్, తహసీల్దార్ కవిత, సర్పంచ్ పుప్పాల లక్ష్మి, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, ప్రిన్సిపాల్ అమరేందర్, పీఆర్ ఈఈ రామ్మోహన్ రావు, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

**● బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

కౌటాల, అక్టోబర్ 4: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళలకు ఎమ్మెల్యే కోనప్ప బతుకమ్మ చీరెలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విశ్వానాథ్, జడ్పీటీసీ అనూష, ఎంపీడీవో నస్రుల్ల ఖాన్, తహసీల్దార్ కిరణ్, ఏపీఎం వెంకటరమణ, తలోడి, కౌటాల సర్పంచులు శంకరమ్మ, మౌనిశ్, ఎంపీటీసీలు శిరీష, మనీష్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వసంత్ రావు, యూత్ మండలాధ్యక్షుడు రవీందర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు శైలజ, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు సంతోశ్, రాంచందర్, రమేశ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**● మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..**

సిర్పూర్(టీ), అక్టోబర్ 4 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సిర్పూర్(టీ) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. సిర్పూర్(టీ) మండలంలో బుధవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సూడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా బుధవారం మండలకేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఆదర్శ మండల సమాఖ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో దాదాపు 4లక్షల నిధులతో పేపర్ ప్లేట్స్ తయారీ కేంద్రంను ప్రారంభించారు. అదేవిధంగా ఐకేపీ కార్యాలయంలోనే మండలంలోని మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఆనంతరం మం డల కేంద్రంలోని డౌనల్ ప్రాంతంలో రూ 50లక్షల నిధులతో నిర్మించనున్న కల్యాణ మండపానికి భూమి పూజ చేశారు. అనంతరం రూ.50లక్షల ప్రొసీడింగ్ కాపీని నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చునార్కర్ సువర్ణ, సర్పంచ్ తఫిమా పర్వీన్, కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, ఎంపీటీసీ సుహేల్ అహ్మద్, మండల కో ఆప్షన్ సభ్యుడు కీజర్‌హుస్సేన్, ఉప సర్పంచ్ తోట మహేశ్, తుకారం,డీపీఎం రామకృష్ణ, ఐకేపీ ఏపీఎం దుర్గయ్య, సిబ్బంది, నాయకులు శ్రీకాంత్, సంతోశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



బెజ్జూర్: యువకులకు క్రీడా సామగ్రిని అందజేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప



దహెగాం: కళాశాల అదనపు గదులను విద్యార్థులతో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



సిర్పూర్(టీ): పేపర్ ప్లేట్స్ తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ మధుకర్
- సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కౌటాల, అక్టోబర్ 4: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మధుకర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క రు స్మార్ట్ ఫోన్‌కు అలవాటు పడడం వల్ల సైబర్ నేరాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. స్మార్ట్ ఫోన్‌లో కొత్త కొత్త యాప్‌లు, వివిధ రకాల ఆఫర్‌లు, బహుమతులు, ఎలాం టి ఆధారాలు లేకున్నా పర్సనల్ లోన్ ఇవ్వబడు ను అంటూ మనల్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తారని చెప్పారు. ఎట్టి పరిస్థితిలోను అటువంటి యాప్‌లను నమ్మకూడదన్నారు. అంతే కాకుండా బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని, మీ ఆధార్‌కార్డు వివరాలు, పాన్ వివరాలు, బ్యాంకు ఖాతా నంబర్, ఓటిపి లాంటివి ఎవరు అడిగినా ఇవ్వకూడదని, బ్యాంకు నుంచి ఇలాంటి వివరాల కోసం ఎవరు ఫోన్ చేయరని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఒకవేళ మీ వ్యక్తిగత వివరాలు లేదా బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు పోయిన వెంటనే 1930 లేదా 100 కు డయల్ చేసి మీ వివరాలు తెలియజేయాలని సూచించారు. సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ ఇతరులకు తెలియజేయాల్సిన అవస రం ఉందన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ బాలకిషన్ రావు, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్‌లు రాము, రాజాం, బ్లూ కోట్ కానిస్టేబుల్ రవీందర్, అధ్యాపకులు ఉన్నారు.



కౌటాల: సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మధుకర్

చింతలమానేపల్లి, అక్టోబర్ 4 : జిల్లా ఎస్పీ సురేశ్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ఏఎస్ఐ యాదవ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రుణాలు, ఆన్లైన్ యాప్‌ల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవాజి, పోలీసు సిబ్బంది ఉద్దవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

ఆసిఫాబాద్ టౌన్,అక్టోబర్ 4: ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోని 57 గ్రామాలకు ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.60కోట్ల 40లక్షలు మంజూరు చేసింది. గతంలో నిధుల మంజూరు కోరుతూ స్థానిక ఎమ్మెల్యే ఆత్రం సక్కు సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరిన అనతికాలంలోనే ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని 57 గిరిజన గ్రామాల రోడ్ల నిర్మాణానికి రూ.60కోట్ల 40లక్షలు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు, నిధులు మం0జూరుకు కృషి చేసిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి

పెంచికల్ పేట్, అక్టోబర్ 4: పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని సర్పంచ్ దుర్గం రాజన్న పేర్కొన్నారు. బుధవారం కొమ్ముగూడ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రెండో విడుత స్కూల్ యూనిఫాం లను విద్యార్థులకు అందజేశారు. అనంతరం పాఠశాల నూతన ఎస్ఎంసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బిట్టు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సాజిత్, పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు రేవతి, అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.